ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 15 ఏప్రిల్, 2024 | పేజీలు : 6




కాంటాలేసిన వెంటనే మిల్లులకు ధాన్యం

# పౌర సరఫరాల శాఖలో.. అవినీతి పులి

**ఆరేళ్లుగా ఒకే చోట తిష్ట.. అవినీతి అక్రమాల్లో దిట్ట ఉన్నతాధికారుల కనుసన్నల్లోనే అంతా..?**

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** సూర్యాపేట పౌర సరఫరాల శాఖలో ఓ అవినీతి అధికారి రాజ్యమేలుతున్నాడు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారుకు మూడేళ్లుగా ఒకే చోట పని చేస్తే బదిలి తప్పనిసరి. కాని ఈ అధికారి ఏలాంటి బదిలీలు ఆరేళ్లుగా ఒకే చోట తిష్ట వేశాడు. సుదీర్ఘ కాలంగా ఒకే చోట పని చేయడంతో జిల్లాలోని రైస్ మిల్లర్లను తన గుప్పెట్లో పెట్టుకోని ధాన్యం కేటాయింపులతో మొదలుకోని అక్రమ వసూళ్ల వరకు అన్నితానై అవినీతి అక్రమాల్లో దిట్టగా రాటుదేలాడు. ఇదంతా ఉన్నతాధికారుల కనుసన్నల్లోనే సాగుతుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అవినీతి అధికారిపై ప్రజాపక్షం ప్రత్యేక కథనం.

సూర్యాపేట పౌర సరఫరాల శాఖలో ఈ అవినీతి పులి ఆరేళ్ల క్రితం అడుగు పెట్టింది. చూసేందుకు పిల్లిలా కనిపించే ఆయన తెరవేనుక చేసే పనులన్ని పులిలా తేగించి చేయడంలో దిట్ట. శాఖలో ఇతనిపైన ఉన్నతాధికారులు ఉన్నా తన ఆదిపత్యాన్ని కొనసాగిస్తుంటారు. ఉన్నతాధికారులు బదిలి అయిన సమయంలో ఇయన గారు ఇన్ చార్జ్జీ బాధ్యతలను కూడా స్వీకరించారు. ఇన్‌చార్జ్జీ జిల్లా సివిల్ సప్లై అధికారిగా, డిఎంగా అదనపు బాధ్యతలు చేపట్టిన ఆయన ఆ శాఖలో అన్ని విషయలపై సమగ్ర అవగాహన కలిగి ఉన్నాడు. కొనుగోలు కేంద్రాల నుండి రైతుల ద్వారా సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు కేటాయింపులు, సిఎంఆర్ తిరిగి మిల్లర్ల నుండి సకాలంలో రికవరీ చేయడం, సకాలంలో సిఎంఆర్ పెట్టని మిల్లులను తనిఖీ చేయడం, ఆలస్యానికి కారణాలను తెలుసుకునేందుకు తనిఖీలు చేపట్టడం వంటి పనులు పై అధికారులు ఉన్నా ఇయనగారే చక్కబెడుతుంటాడు. ఇదే కాకుండా డిఎం చేసే పనుల్లో కూడా ఇతడు వేలు పెట్టడం జరుగుంది. తనిఖీల పేరుతో ఆయన అడిగినంత ఇవ్వని మిల్లర్లపై ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి బెంబేలెత్తిస్తూ ముచ్చేమటలు పట్టించడం జరుగుతుంది. ఈ రబీ సీజన్‌లో కొనుగోలు కేంద్రాల నుండి సేకరించిన ధాన్యాన్ని మిల్లర్లకు కేటాయించడంలో ఇతగాడు కీలక పాత్ర పోషించినట్లు మిల్లర్లు వాపోతున్నారు. ఉన్నతాధికారులు ఇతడు సూచించిన మిల్లర్లకే ధాన్యం కేటాయింపులు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. పెద్ద మిల్లర్లకు ధాన్యం కేటాయిస్తే ఆమ్యామ్యాలు అడిగినంత ఇవ్వరని పదికి పైగా వన్ టన్, టు టన్, త్రిటన్ సామర్ధ్యం గల మిల్లర్లను ఎంపిక చేసి ధాన్యం కట్టబెట్టినట్లు సమాచారం. వీరి నుండి లక్షల్లో ముడుపులు తీసుకోని కోట్ల రూపాయల ధాన్యాన్ని అప్పనంగా కట్టబెట్టారని పలువురు మిల్లర్లు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. తాను అడిగినంత ఇవ్వని మిల్లర్లపై కక్ష కట్టి ఉన్నత అధికారులతో



ఆకస్మిక తనిఖీలను చేయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు కొంత మంది మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల పరిధిలో నూతనంగా నిర్మాణం జరుగుతూ ప్రారంభానికి నోచుకొని మిల్లులకు కూడా ధాన్యాన్ని కేటాయించడం గమనార్హం. తనతో చనువుగా మెలిగే మిల్లర్లకు ఏలాంటి సమస్యలు రాకుండా అన్ని తానై చక్కబెడుతున్న పరిస్థితులు ఉన్నాయి. జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులు నిర్వహించే ప్రత్యేక సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను ఎప్పటికప్పుడు వారికి చేరవేస్తూ పెద్ద ఎత్తున నజరానాలు పొందుతున్నట్లు గుసగుసలు వినబడుతున్నాయి.

తరువాయి 4లో

## అనుమతులు లేకుండానే నల్ల మట్టి తరలింపు



**ప్రజాపక్షం/ మాడుగుల పల్లి :** మండల పరిధిలోని చెరువుపల్లి గ్రామంలో చెరువులో నల్ల మట్టి అక్రమ దందా జోరుగా జరుగుతుంది. పొద్దంతా, రాత్రంతా ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టిని తరలించుకుపోతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. ఎక్కడికక్కడే రెవెన్యూ, భూగర్భ శాఖాధికారులకు మామూళ్లు ముట్టజెబుతూ దందాను కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జెసిబి 5 ట్రాక్టర్లు సాయంతో. లక్షల రూపాయల విలువచేసే మట్టిని రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ స్థలాల్లో గానీ ప్రైవేట్ భూముల నుంచి మట్టిని తరలించాలంటే తప్పనిసరిగా గనులు, భూగర్భ శాఖ, రెవెన్యూ శాఖల నుంచి అనుమతులు పొందాలి. ఒక క్యూబిక్ మీటర్ మట్టికి 42 రూపాయల చొప్పున సీనరేజీ పన్ను చెల్లించాలి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని తరలించుకుపోతున్నారు. పగలు రాత్రి తేడా తెలియకుండా ఈ దందా ఎక్కువగా జరుగుతున్నది. జేసీబీలతో మట్టిని తోడి టిపర్లతో ట్రిప్పుకు 5000 రూపాయల నుండి 7000 రూపాయల మధ్య విక్రయించుకుంటున్నారు. గత రెండు నెలల నుండి వేల క్యూబిక్ మీటర్ల మట్టిని అక్రమంగా తరలించుకుపోవడం గమనార్హం. ఈ అక్రమ దందా యథేచ్ఛగా సాగుతున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. అధికారులకు ఫిర్యాదులు అందుతున్నా సంబంధిత అధికారులు పెద్దగా స్పందించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మట్టి దందాను నిలువరించాలని ప్రజలు కోరుతున్నారు.

# మద్దతు ధర దక్కేది ఎన్నడు..?



**రైతన్నలకు ఇచ్చిన భరోసా ఉత్తదేనా..!**

**ప్రజాపక్షం/మోటకొొండూర్ :** ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా రైతుల కొసమే తమ ప్రభుత్వం అని గొప్పలు చెప్పడం తప్ప ఆచరణలో మాత్రం ఆవిధంగా పాలకులు అనుసరిస్తలేరని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం మద్దతు ధరకు తోడు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల హామీ ఇచ్చి అమలు చేయకపోవడంతో రైతులు దళారులను నమ్మి తీవ్రంగా నష్ట పోతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల పరిధిలోని మోటకొండూర్, నాంచారి పేట, చందేపల్లి, తేర్యాల, చామాపూర్, చందేపల్లి, వర్టూర్ తదితర గ్రామాలలో రైతులు ఇటీవల కోతలు ముగించి ధాన్యం విక్రయాలను ప్రారంభించారు. ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సి వచ్చింది. దీంతో అదే అదునుగా భావించిన దళారులు ఒక్కో రైతుకు ఒక్కో రేటు నిర్ణయించి వారిని నిండా ముంచుతున్నట్లు రైతులు గగ్గోలు పెడుతున్నారు. గట్టిగా అడిగిన వారికి ఒక రేటు అమాయకపు రైతులకు వేరే ధర నిర్ణయించి కొనుగోలు చేస్తుండటంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. ప్రభుత్వాలు ఎంత హెచ్చరించినా అక్రమ వ్యాపారుల తీరు మారడం లేదని, ఇప్పటికే చాల మంది రైతుల దగ్గర తక్కువ ధరకే కొనుగోలు చేసారని రైతులు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఎవరు పట్టించుకోవట్లేదని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మోటకొండూరు పరిసర ప్రాంతాలలో ఈ విధంగా తక్కువ ధరకు కొనుగోలు చేసే ప్రైవేటు వ్యాపారులు రైతుల నుండి గత నెల రోజుల క్రితం గరిష్టంగా 2 వేలతో మొదలు పెట్టి కనిష్టంగా 18 వందల వరకు కొనుగోలు చేసారని రైతులే బాహాటంగా చెబుతుండగా రైతుల వద్ద తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయవద్దని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఆదేశించినా ఫలితం లేదని రైతులు వాపోతున్నారు. సిఎం ఆదేశాలతో ఇప్పటికైనా తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులు ఏమి చర్యలు తీసుకుంటారో చూడాలి మరి.

## ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేశాం

**జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే**



## అక్రమ మద్యం విక్రయించేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిపై పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. మండల పరిధిలోని వంకమామిడి గ్రామంలో అక్రమ మద్యం విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం పోలీసులు తనిఖీలు చేయగా బొడిగే మహేష్ కిరాణా షాప్, ఇంట్లో 48 లీటర్ల మద్యం లబించగా, పంచనామా నిర్వహించి, మద్యం సీసాలను స్వాదీనం చేసుకొని, ఈ మేరకు బొడిగే మహేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా పండ్లు పంపిణీ



**ప్రజాపక్షం /నార్కట్‌పల్లి :** రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలో అంబేద్కర్ చిత్ర పటానికి మాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని ప్రముఖ దేవస్థానమైన శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో యాచకులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ గ్రామ వార్డ్ మెంబర్ కుకుట్ల ధనమ్మ చంద్రయ్యలు అంబేద్కర్ జయంతి సందర్భంగా పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో దొడ్డి నర్సింహ, గౌరీదేవి హుస్సేన్, పెద్దమాల దొడ్డి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిష్యంలో మహానంది అవార్డు పొందిన నరసింహ్మాచార్యులు

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** నార్కట్ పల్లి మండలం మాండ్రా గ్రామానికి చెందిన అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నరసింహాచార్యులకు తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పురస్కారాలలో మహానంది మయూరి అవార్డులను కైవసం చేసుకున్నారు.ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన తెలుగు వెలుగు ఉగాది మహానంది, ఉగాది మయూరి జాతీయ పురస్కారాలలో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, ముఖ్య సలహాదారులు తెలుగు వెలుగు సాహితీ వేదిక అధ్యక్షులు కృష్ణమాచార్యుల చేతుల మీదుగా ఆయన ఈ అవార్డులను అందుకున్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా పూజలు




**ప్రజాపక్షం/నల్లగొండ :** స్వామియే శరణమయ్యప్ప నేడు హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం రామగిరి నందు విషుఖని మహోత్సవం స్వామి వారికి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శబరిమలైలో కేరళలో జరిగే ఉగాది పండుగ సందర్భంగా శబరిమలైలో స్వామివారి ఎదుట అన్ని రకాల పండ్లు అన్ని రకాల కూరగాయలు అన్ని రకాల ధాన్యాలు ఆభరణాలు ఏర్పాటు చేసి ఒక పెద్ద అద్దం స్వామివారి ఎదురుగా పెట్టి అద్దం నుండి స్వామివారిని దర్శనం చేసుకుంటారు దీనిని విశుఖని ఉత్సవం అంటారు. అదేవిధంగా మన దేవాలయంలో కూడా ఇవన్నీ ఏర్పాటు చేసి స్వామివారి నిర్మాల్య దర్శనం చేసుకుంటారు. తదనంతరం స్వామివారికి అభిషేకాలు మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినియోగం అన్న ప్రసాదం వితరణ చేయబడుతుంది . ఈ కార్యక్రమంలో దాదాపు 800 మంది భక్తులు విచ్చేసి ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుమార్ సెక్రటరీ లక్ష్మణ్ గౌడ్, గురుస్వామి నోముల శ్యామ్, ఉప గురుస్వామి కలిసిన అశోక్, తుపాకీ బిక్షం, మేడం విశ్వ ప్రసాద్, బండారి వెంకన్న , బండారు హరి, లక్ష్మీనాత్ కరుణాకర్ ,బాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న విద్యార్థులు

**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ :** యాదాద్రి జిల్లా భువనగిరి పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈ నెల 12 మరియు 13 తేదీలలో కొందరు విద్యార్థులు విరోచనాలై అస్వస్థతకి గురైన విద్యార్థులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందులో ఆరో తరగతికి చెందిన ఇద్దరు విద్యార్థుల (ప్రశాంత్, కృష్ణ) ఆరోగ్య పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో వారిని ఉప్పల్ లోని మిరాకిల్ ఆసుపత్రికి తీసుకవచ్చి తక్షణ వైద్య సహాయాన్ని అందించారు. వీరిలో కృష్ణ అనే విద్యార్థి ఆరోగ్య స్థితి క్రమంగా మెరుగు పడుతుండగా అదే ఆసుపత్రిలోనే వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడు. ప్రశాంత్ అనే మరో విద్యార్థి ఆరోగ్య పరిస్థితి గుండెకు సంబంధించిన అనారోగ్య కారణంగా అదుపులోకి రాకపోవడంతో వైద్యుల సూచన మేరకు మరింత మెరుగైన వైద్యాన్ని అందించడానికి హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ రెయిన్ బో ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఈ విద్యార్థిని ఆసుపత్రి ఐసియులో వెంటిలేటర్ పై ఉంచి అవసరమైన వైద్యాన్ని అనుభవజ్ఞులైన డాక్టర్ల ద్వారా అందిస్తున్నారు. మిగిలిన విద్యార్థుల్లో ఇద్దరికి ఉస్మానియా ఆసుపత్రిలో మరో పదకొండు మందికి భువనగిరి ఏరియా ఆసుపత్రిలోనే ప్రస్తుతం వైద్యాన్ని అందిస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంటూ క్రమంగా కుదుటపడుతుంది. మిగిలిన విద్యార్థులందరి ఆరోగ్యం మెరుగవడంతో గురుకులానికి పంపించారు. విద్యార్థులు అనారోగ్యం పాలైన రోజు నుండి ఈ గురుకులంలో జిల్లా వైద్యాధికారుల ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి విద్యార్థులందరికి కావలసిన వైద్యాన్ని అందిస్తూ వారి ఆరోగ్యస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఈ సంస్థ యొక్క రిజనల్ అధికారిణి రజని, పెనేషియా ఓఎస్‌డి ప్రశాంతి, భువనగిరి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్ శ్రీనివాస్, వారి సిబ్బంది పై విద్యార్థులందరి ఆరోగ్యస్థితిని ఎప్పటికప్పుడు సంబంధిత వైద్యుల ద్వారా తెలుసుకుంటూ వారి సూచనల మేరకు అవసరమైన చర్యలను వెంటనే తీసుకుంటున్నారు. ఈ సంఘటనపై పూర్తి విచారణ చేసి నివేదిక సమర్పించటానికి సంస్థ జాయింట్ సెక్రటరీ అనంతలక్ష్మి ఆధ్వర్యంలో పెనేషియా ఓఎస్‌డి ప్రశాంతి, విజిలెన్స్ ఆఫీసర్ హుసేన్‌తో ఒక విచారణ కమిటీని సంస్థ నియమించింది. నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోబడతాయి.

# కబేళాలకు తరలిస్తున్న గోవుల డిసిఎం పట్టివేత



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** అక్రమంగా కబేళాలకు తరలిస్తున్న గోవుల డీసీఎం పోలీసులకు పట్టుబడ్డ సంఘటన భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానిక పీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ నుంచి కరడు కట్టిన ముఠా అక్రమంగా 24 ఎద్దులు 2 గోవులను డిసిఎంలో ఎక్కించుకొని సూర్యాపేట చిట్యాల భువనగిరి రోడ్డు మీదుగా మధ్య మార్గాన పిల్లాయిపల్లి గుండా పోలీసులకు చిక్కకుండా హైదరాబాద్‌లోని బహదూర్ పుర కబేళాలకు తరలించే ప్రయత్నంలో ఆదివారం పిల్లాయిపల్లి గ్రామ సమీపంలో డీసీఎం వాహనం బురదలో ఇరుక్కుని కొంత సమయం గడిచాక బయటపడి వెళుతుండగా గ్రామ స్థానికులు కొందరు అనుమానంతో వాహనాన్ని నిరోధించి అడిగి చూసేసరికి అందులో 33 గోవులను తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే కొందరు గ్రామ ప్రజాప్రతినిధులు వాహనాన్ని ఈ అక్రమ గోవుల తరలింపును నడిపిస్తున్న అశ్విక్ స్వోడా కారును వెంబడించి పట్టుకుని 100 నెంబర్ డయల్ ద్వారా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారాన్ని ఇచ్చారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకొని గోవుల డిసిఎంను స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అక్రమంగా సరఫరా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. నీళ్ల పశు గ్రాసం లేక రెండు ఆవులు మృతి చెందాయని మిగిలిన గోవులను జియాగూడ సమర్ధ కామధేను గోశాలకు తరలించినట్లు తెలిపారు. గ్రామ ఉపసర్పంచ్ పడాల సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా విషయం తెలుసుకున్న బిజెపి, విశ్వ హిందూ పరిషత్ అనుబంధ సంస్థలైన గో సంరక్షణ దళం నాయకులు గోహింసకు పాల్పడే వారిపై, అక్రమ గోవులను సరఫరా చేసే ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఎస్ఐ శంకర్ నాయక్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నెం శివకుమార్ జిల్లా గోరక్ష ప్రముఖ్ బల్ల దుర్గాసులు, మేడ్చల్ బిజెవైఎం జిల్లా అధ్యక్షులు బండారి పవన్ రెడ్డి, టిటిడి గోసంరక్షణ బోర్డు మెంబర్,ఆల్ ఇండియా గోరక్షక్ దళ్ జనరల్ సెక్రెటరీ కోటి శ్రీధర్ ,మేడ్చల్ బిజెవైఎం జిల్లా సెక్రెటరీ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఘట్కేసర్ మండల ఉపాధ్యక్షులు శివాజీ ముఖేష్,బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు బదుగు శ్రీకాంత్,చిట్టి మల్ల ప్రవీణ్, కస్తూరి అనిల్, నవీన్, చరణ్, భాను, తేజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కందిగడ్డ తండాలో పుస్తెలతాడు చోరీ

**ప్రజాపక్షం/ఆలేరు :** గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లో చొరబడి 4 తులాల పుస్తెలతాడు లాక్కెళ్ళిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకట శీను తెలిపిన వివరాల ప్రకారం ఆలేరు మండలం కందిగడ్డ తండాకి చెందిన మాలోతు గోపీ నాయక్ భార్య తులసి నాయక్ శనివారం రాత్రి సమయంలో ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తి కాంపౌండ్ కూడా దూకి ఇంటి ఆవరణలోకి చొరబడి నాలుగు తులాల పుస్తెలతాడు తీసుకెళ్లాడు. మెడకు గాయమై పారిపోయాడు. నిద్రలేచి చూసేసరికి గోడ దూకి వెళ్ళిపోతున్న తరుణంలో భార్యాభర్తలు ఇద్దరూ వెంబడించారు. దొంగను పట్టుకోలేకపోయారని తెలిపారు. పోగొట్టుకున్న ఆస్తి విలువ రూ.80 వేలు ఉంటుంది, ప్రతి గ్రామంలో రాత్రి సమయంలో జాగ్రత్తగా ఉండాలి ఎవరైనా కొత్తవారు ఊరిలోకి వస్తే వెంటనే 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత



**ప్రజాపక్షం/డిండి ;** అక్రమంగ తరలిస్తున్న ప్రజా పంపిణి బియ్యాన్ని ఆదివారం తెల్లవారు జామున నమ్మదగిన సమాచారం మేరకు చెరుకుపల్లి గేట్ వద్ద అశోక్ లీలాండ్ టిఎస్ 05యుఎఫ్ 1491 వాహనంలో తరలిస్తుండగా డిండి పోలీసులు పట్టుకున్నారు. వాహనంలో 20 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం ఉండగా వాహన యజమాని రాత్లావత్ బిచ్చాలు బురాన్‌పూర్ తండా, డ్రైవర్ రమేష్ లపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

## అంబేద్కర్‌కు కలెక్టర్ నివాళులు



**ప్రజాపక్షం/యాదాద్రి :** భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్, అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, ఆర్‌డిఓ అమరేందర్, అధికారులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**ప్రజాపక్షం/మోత్కూర్ :** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల సామెల్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిరుస్తుందని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటుందని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్ లంకల సుజాత వేణు, కోఆప్షన్ సభ్యులు ఘనగాని నరసింహ, అబ్దుల్ నబీ, గ్రంథాలయ చైర్మన్ కోమటి మచ్చగిరి, బయ్యాని రాజు, బొల్లెపల్లి సీతయ్య, కోమటి లింగయ్య, బాదే లక్ష్మణ్, పి సుధాకర్, కోరేల రమేష్, రేగోటి శ్రీనివాస్, రేగోటి రమాదేవి, కోమటి కృష్ణ, మల్లెబోయిన బుచ్చయ్య, అవిశెట్టి ముత్యం, చల్లా సైదులు, అవిశెట్టి వెంకన్న, బైరు సత్యనారాయణ, ఘనగాని మల్లేష్, ఎండి మునీర్, ఎండి అమీర్, ఎండి జాంగిర్, గొలుసుల కొండయ్య, ఎండి సాయిద్దీన్, ఎం హనుమంతు, అంబటి నరసయ్య గౌడ సంఘం అధ్యక్షులు, జోగు ఎల్లయ్య, గంజి వెంకన్న, తొంట నరేష్, బుంగ నవీన్, పొలపాక నాగార్జున, బోడ నరేందర్, కళ్యాణ్, రవి, కళ్లెం సోమన్న, అలకుంట్ల వెంకటయ్య, ఎర్రవెల్లి మల్లయ్య తదితరులు ఉన్నారు.

## ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం/మోత్కూర్ :** స్వాతంత్ర సమరయోధుడు సోరోజు తిరుపతయ్య పేరున వారి కుమారుడు ప్రతి సంవత్సరం స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత, రెడ్ క్రాస్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీ నరసింహ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన శత జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆయన కుమారుడు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి ఆయన సతీమణి విశ్రాంత సిడిపిఓ యాదమ్మల ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు శాఖ, ప్రజా భారతి సాహితీ, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ, టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ సహకారంతో మోత్కూరు ఆర్టీసీ బస్టాండ్‌లో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పుర అధ్యక్షురాలు గుర్రం కవిత, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నరసింహ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ మలిపెద్ది రజిత, ప్రజాభారతి అధ్యక్ష కార్యదర్శులు డి.అరవిందరాయుడు, గుమ్మడి వెంకన్న, టీఎస్‌యుటిఎఫ్ ప్రతినిధులు జె. సుబ్రహ్మణ్య శర్మ, వై. బుగ్గయ్య, డి.సోమేశ్వర్, డి.వెంకన్న, ఆర్.సోమయ్య, నరసయ్య, సత్తయ్య, శ్రీనివాసులు, బుజిలాపురం మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్య, రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్ ఎస్ఎన్ చారి తదితరులు పాల్గొన్నారు.

## జార్జిరెడ్డి ఆశయాలతోనే శాస్త్రీయ విద్యావిధానం సాధ్యం

**ప్రజాపక్షం/కోదాడ :** న్యూక్లియర్ ఫిజిక్స్ గోల్డ్ మెడలిస్ట్ ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి ఆశయాలతోనే శాస్త్రీయ విద్యా విధానం సాధ్యమని పూర్వ పిడిఎస్‌యూ విద్యార్థులు రాపర్తి రామనర్సయ్య, నారపరరాజు కిషన్‌రావులు అన్నారు. ఆదివారం పట్టణంలో జార్జిరెడ్డి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాస్త్రీయ విద్యా విధానంతోనే సమాజ మార్పు సాధ్యమని విద్యార్థులను చైతన్యం చేసిన మహనీయుడు జార్జిరెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ పూర్వ విద్యార్థులు హరికిషన్, మురళి,నరసింహారావు,బసవయ్య, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సింహాద్రి, పివైఎల్ జిల్లా కార్యదర్శి రవి, నరేష్, సైదులు, అనంతరాములు,మహేష్,రమేష్, నాగరాజు, విజయ్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ వేషధారణతో ఆకట్టుకున్న కళాకారుడు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలోని బూరుగడ్డ మాచరం గ్రామానికి చెందిన శ్రీరామాంజనేయ ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ చైర్మన్,కళాకారుడైన చిమట సైదులు హుజూర్‌నగర్ పరిధిలోని గోవిందాపురంలో నిర్వహించినఅంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో అంబేద్కర్ వేషధారణలో హజరై చూపరులను ఆకట్టుకున్నాడు.ఈ సందర్భంగా సైదులును కౌన్సిలర్లు చిలకబత్తిని సౌజన్య,ములకలల్లి రాంగోపి, గుండా ఫణిరాంరెడ్డితో పాటు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి శాలువాతో సన్మానించారు.కళాకారుడు సైదులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి సందర్భంగా పలు వేషధారణలు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.

## రాయగిరిలో దుర్గమ్మ పండుగ

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి పరిదిలోని రాయగిరిలో దుర్గమ్మ పండుగను పురస్కరించుకొని రాత్రి 12 గంటల 30 నిమిషాలకు గ్రామ వాసులందరూ అమ్మవారికి బోనాలను గ్రామ బొడ్రాయి వద్ద నుండి దుర్గమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా వచ్చి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఉదయము అమ్మవారి పూజ, అభిషేకం, అలంకరణ, గ్రామ ప్రజలంతా బంధుమిత్రులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం అమ్మవారిని పార్టీ నాయకులతో కలిసి వచ్చి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, దాసరి శ్రీనివాస్, బాల నరసయ్య, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జార్జిరెడ్డి స్ఫూర్తితో విద్య కాషాయకరణపై పోరాడుదాం




**ప్రజాపక్షం/సూర్యాపేట :** హైద్రాబాద్ చేగువేరా, పిడిఎస్‌యూ నిర్మాత కామ్రేడ్ జార్జిరెడ్డి స్ఫూర్తితో విద్యా కాషాకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు. ఆదివారం జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలిమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 14 ఏఫ్రిల్ 1972న 32 కత్తిపోట్లతో మతోన్మాదుల చేతిలో జార్జిరెడ్డి అమరుడైన నేటికి ఆయన విద్యా రంగం కోసం చేసిన పోరాటాలు సజీవంగానే ఉన్నాయని చెప్పారు. దేశంలో విద్యారంగాన్ని విధ్వంసం చేయాలని నూతన జాతీయ విద్యావిధాన్నితో శాస్త్రీయ విద్యా విధానాన్ని బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిడమర్తి లింగయ్య, గోగుల వీరబాబు, కిషోర్, విష్ణు, వివేక్, బాబు, గోపి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

**మోతె మండలంలో..**

మండల పరిధిలోని మామిళ్ళగూడెం ఎస్‌వి పాఠశాలల్లో కామ్రేడ్ జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విప్లవ్ రాజు మాట్లాడుతూ విప్లవ విద్యార్థి హిమశికరం సమానత్వ రాజ్య రణ కిరణం జార్జిరెడ్డి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై నరేష్, సంధ్య, అఖిల్, మహేష్, సురేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## ఐకెపి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండాగే ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీరియల్ ప్రకారం రైతుల ధాన్యాన్ని మ్యాచరు వచ్చిన వాటిని కొనుగోలు చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబోసి తాలు లేకుండా మార్కెట్ సెంటర్‌కు తీసుకురావాలని కోరారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, డిఆర్ డిఓ కృష్ణన్, డిఎవో సబిత, డిఎం సివిల్ సప్లై గోపికృష్ణ, డీఎస్ఓ శ్రీనివాస్, డిపిఎం సునీల్ రెడ్డి,ఏవో సుజాత, ఏపియం పకీరయ్య, సీసీలు వెంకన్న, భాస్కర్, ఏఈఓలు మనీషా, సరిత, ఏఎంసి మార్కెట్ సూపర్వైజర్ శివకుమార్, వివోఏ శిరీష రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ కాలంలోనే నవ్వులపాలైన ప్రభుత్వం : మాజీ మంత్రి

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** ప్రభుత్వం ఏర్పడిన తక్కువ కాలానికే కాంగ్రెస్ ప్రభుత్వం నవ్వుల పాలైందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని నందిపాడు టీఎన్ఆర్ గార్డెన్స్‌లో మిర్యాలగూడ బీఆర్ఎస్ కమిటీ సన్నాహక సమావేశం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధ్యక్షత నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. సాగు, తాగునీరు, విద్యుత్ ఇవ్వలేని చేతకాని రాష్ట్ర ప్రభుత్వంగా కాంగ్రెస్‌ను ఆయన అభివర్ణించారు. రుణమాఫీ, రైతుభరోసా, భీమా ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమన్నారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, ఎంపీ బడుగు లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, ఎంపీపీలు నూకల సరళ హన్మంతరెడ్డి, ధనావత్ బాలాజీనాయక్, జడ్పీటీసీలు ఆంగోతు లలితహాతీరాంనాయక్, కుర్ర సేవ్యానాయక్,




నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, నల్లమోతు సిద్ధార్థ, జొన్నలగడ్డ రంగారెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, బైరం సంపత్, వీరకోటిరెడ్డి, మట్టపల్లి సైదయ్యయాదవ్, నామిరెడ్డి కరుణాకర్‌రెడివ్డ, పాలుట్ల బాబయ్య, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పెండ్యాల పద్మ, పాశం నరసింహారెడ్డి, దారగాని వెంకటేశ్వర్లు, కుర్ర శ్రీను, సోము సైదిరెడ్డి, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## బూర నర్సయ్య పాటల సీడీ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/భువనగిరి :** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మీద అభిమానంతో భువనగిరి జిల్లా కార్యాలయంలో బిజెపి నాయకులు తడిసిన మల్లారెడ్డి రూపొందించిన బూర నర్సయ్య గౌడ్ పాటల సీడీని డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా పాటలు ఎంతో అబ్బుర పర్చినాయ్యాన్నారు. నా మీద అభిమానంతో పాటల రూపొందించిన నా తమ్ముడు మల్లారెడ్డికి ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, జిల్లా నాయకులు నల్లమసు రాజు, భువనగిరి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, సోషల్ మీడియా పార్లమెంట్ కన్వీనర్ దండు శ్రీనివాస్, కో కన్వీనర్లు కొణతం వినయ్, గాడిపల్లి ఉదయ్ కుమార్, జిల్లా యువ మోర్చ అధికార ప్రతినిధి మంగు నరసింహ రావు, నాయకులు నాతి బిక్షపతి,బండి ఉప్పలయ్య, పిక్క పరశురామ్,కందుల సంతోష్, నవీన్, సాయి, మహేష్, సాయి మహేష్,మహిళ నాయకురాలు ఎడ్ల అనిత,దేవినేని శైలజ, పద్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ




**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో డా.బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఎస్ఐ రవీంద్రనాయక్,లయన్స్‌క్లబ్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ చైర్‌పర్సన్ బట్టు మధు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.అనంతరం ఓటు అవగాహన ర్యాలీ 2కె రన్ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఓటరు స్వేచ్ఛగా ప్రజాస్వామ్యంలో ఇష్టమైన వ్యక్తికి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదన్నారు.కార్యక్రమంలో యడవల్లి సత్యనారాయణ రెడ్డి,జిలకర రామస్వామి,సుంకర క్రాంతికుమార్,కందిబండ శ్రీనివాస్,రాపోలు నవీన్‌కుమార్,పాల్వాయి రమేష్,చిలకరాజు శ్రీను, కర్రి సూర్యనారాయణరెడ్డి,మూలగుండ్ల వెంకటరెడ్డి,మాతంగి సైదులు,ఎం. సైదులు,యారవ సురేష్,శ్రీనివాసరావు,దీప్లానాయక్,రషీద్‌ఖాన్, కృష్ణయ్య,పున్నమ్మ, చందమళ్ల శ్రీనునాయక్ పాల్గొన్నారు.

## అయ్యప్పదీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజేష్ పాండే గురుస్వామి ఆదేశాల మేరకు అఖిల భారత అయ్యప్పదీక్ష ప్రచార సమితి రాష్ట్ర సభ్యులు చిన్నపల్లి శ్రీను గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ప్రధాన కూడలిలో మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమవ్యాసరోజు,స్వామివారి జన్మదినం లాంటి సందర్భాల్లో ఏదో ఒక కార్యక్రమం చేపట్టాలని గురుస్వాములకు తెలియజేశారు.కార్యక్రమంలో చిట్యాల శ్రీను,డాక్టర్ సైదులు,శ్రీను, పంగ శ్రీను, సత్యనారాయణ,నాగరాజు,యారవ సురేష్,నాగరాజు,శంకరాచారి పాల్గొన్నారు.

## రూ. 2,71,000 నగదు పట్టివేత



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి ;** సార్వత్రిక ఎన్నికల నియమావళిలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద తనిఖీలు చేయగా ముగ్గురు వ్యక్తుల వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా ఉన్న రూ. 2,71,000లను పట్టుకొని సిజ్ చేసినట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఆధారాలు లేకుండా డబ్బులు తీసుకువెళ్ళిన, అక్రమంగా మద్యం తరలించిన అట్టి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## యువత క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి ;** నేటి యువత చదువుతో పాటు క్రీడలలో కూడా నైపుణ్యం సాధించాలని ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డిలు అన్నారు. మైనార్టీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది, రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలిచిన విజేతలకు శనివారం సాయంత్రం వారు ట్రోఫీలను అందజేశారు. ప్రథమ బహుమతి గెలుచుకున్న హైదరాబాద్ టీంకు రూ. 30వేలను జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, రెండవ బహుమతి గెలుచుకున్న మిర్యాలగూడ టీంకు రూ. 20వేలను వరికుప్పల శేఖర్, మూడవ బహుమతి గెలుచుకున్న హైదరాబాద్ టీంకు రూ. 15వేలను నవీన్, నాల్గవ బహుమతి గెలుచుకున్న కోదాడ టీంకు రూ. 8వేలను కోట్ల జగదీష్ పటేల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి రాణిరాజునాయక్, మాజీ ఉప సర్పంచులు గంధం సురేష్, మంగ్యనాయక్, పట్టణ అధ్యక్షుడు కైసర్‌ఖాన్, పెద్దిశెట్టి సుధాకర్, ప్రభాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, జితేందర్, బూడిద మల్లేష్‌యాదవ్, మురళి, నరేందర్, రమేష్‌నాయక్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో ఆవు మృతి



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మండలంలోని రాయినిపాలెం గ్రామానికి చెందిన చిట్టెబోయిన సైదులుకు చెందిన పాడి ఆవు ఆదివారం మేతకు వెళ్లగా రాగిరెడ్డి జగ్గారెడ్డి వ్యవసాయ భూమి వద్ద విద్యుత్ తీగ కిందకు ఉండడంతో లైన్ తగిలి ఆవు అక్కడికక్కడే మృతిచెందింది. దీంతో సుమారు రూ.70వేల నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

## మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శ, ఆర్థిక సాయం



**ప్రజాపక్షం /మోటకొండూర్ :** మోటకొండూరు మండల కేంద్రంలో బాల్ద వెంకటేశ్, చందేపల్లిలో బొట్ల రమేష్ అనే నిరుపేదలు ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను మోటకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి పరామర్శించి రూ.10 వేలు, రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో చందేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గంగరాజు సాగర్ ,మోటకొండూరు మండల ఎస్సి సెల్ అధ్యక్షులు బొట్ల నర్సింగరావు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, ప్రధానకార్యదర్శి ,బొల్లెపల్లి శ్రీనివాస్, వంగల మల్లేష్,కార్యదర్శి బొట్ల సంజీవ, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరబోయిన మల్లేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేష్ గౌడ్,మాజీ ఎం పి టి సి బాల్ద రామకృష్ణ ,బుగ్గ సిద్దులు,మంజూర్, మోటకొండూరు మండల మాజీ ఉపసర్పంచ్ లా ఫోరం అధ్యక్షులు ఎలిమినేటి జంగారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నే నర్సిరెడ్డి,సూదగని జయారాములు, బత్తిని వెంకటేష్,బద్దం మాల్లారెడ్డి, బొల్లెపల్లి ఐలయ్య,బొట్ల నగేష్,గుండ్లపల్లి శ్రీశైలం,కళ్లెం యాదగిరి, సూదగని శ్రీనివాస్,దుదిపాల శ్రీనివాస్ రెడ్డి,బస్వారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ రామన్నపేట :** మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన తలారి స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందచేశారు. ఆయన వంఎట ఐటిపాముల పెద్దులు, పున్నా రమేష్, పున్నా నరసింహ, తాటిపాముల శేఖర్ గౌడ్, నకరేకంటి రవీందర్, దొమ్మాటి లింగారెడ్డి, నిమ్మల మధు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గొంతుకను ఎంపిగా గెలిపించండి




**ప్రజాపక్షం/నాంపల్లి;** నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే ప్రజా గొంతుక భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ఎండి. జహంగీర్‌ను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం నాంపల్లి, మర్రిగూడ మండలాల విస్తృత స్థాయి సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎంఎల్‌ఏ జూలకంటి రంగారెడ్డి హాజరై భారత రత్న డా. బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, నాంపల్లి మండల కమిటి సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ములక్ష్మయ్య, నాగభూషణ్, వెంకటయ్య, నీలకంఠం రాములు, యాదయ్య, సత్తయ్య, ముత్యాలు, గిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను పరామర్శించిన ఎంఎల్‌ఎ



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి జిల్లా భువనగిరి పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈ నెల 12 మరియు 13 తేదిలలో కొందరు విద్యార్థులు విరోచనాలై అస్వస్థతకి గురైన విద్యార్థులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కమార్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం వసతిగృహానికి వెళ్లి అక్కడ నిర్వహిస్తున్న పనితీరును, వంట శాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్, నాయకులు బర్రె నరేష్, పిట్టల బాల్ రాజు, నరేష్, చందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం : ఎంఎల్‌ఎ

**ప్రజాపక్షం/బీబీనగర్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం జాతీయ రహదారి ప్రక్కనగల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావుల కల్లా గొప్ప వ్యక్తి అని అంబేద్కర్ భారత రాజ్యాంగంలో రచించిన ఓటు హక్కు ద్వారానే ప్రజాస్వామ్యం కొనసాగుతుందని అన్నారు. ఆయన వెంట జడ్పిటిసి గోలి ప్రతాప్ పింగళి రెడ్డి, ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య, మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్ గుప్తా, అంబేద్కర్ సంఘం నాయకులు పొట్ట వెంకటేష్, కట్ట రాజేందర్, ఎండి మోయిన్, అదే విధంగా మండలంలోని కొండమడుగు, జైనపల్లి, గుర్రాల దండి, వెంకిర్యాల తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు.

# డిండి నీటితో కుంటలు, చెరువులు నింపాలి




**ప్రజాపక్షం/చందంపేట ;** వేసవి కాలం దృష్ట్యా ఉమ్మడి చందంపేట మండలంలోని గ్రామాలలో చెరువులు, కుంటలు నీరు లేక ఎండిపోతున్న తరుణంలో డిండి ప్రాజెక్టు నుండి నీటితో మండలంలోని కుంటలు, చెరువులు నింపాలని సిపిఐ మండల కార్యదర్శి ఉప్పునూతల చిన్న వెంకటయ్య దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ చొరవ తీసుకొని మండలంలోని చెరువులు, కుంటలు నీటితో నింపాలని ఆయన ఆయన కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో చాలా చోట్ల నీరు లేని పరిస్థితి నెలకొందని గ్రామాలలో ప్రత్యేక అధికారులు ఎప్పుడు వస్తున్నారో తెలియని పరిస్థితి ఉందని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా ఆయన కోరారు.

## దళిత, ఒబిసి మోర్చాల నూతన కమిటీల నియామకం



**ప్రజాపక్షం/చండూరు :** చండూరు మున్సిపాలిటీ పరిధిలో బిజెపి అనుబంధ దళిత, ఓబిసి మోర్చాలకు నూతన కమిటీలను పార్టీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. పార్టీ దళిత మోర్చ పట్టణ అధ్యక్షుడుగా ఇరిగి లక్ష్మయ్య,ప్రధాన కార్యదర్శిగా దుబ్బ గణేష్ ,పేర్ల గురుస్వామి నియమితులైయారు. ఓబిసి పట్టణ అధ్యక్షుడుగా గండు శ్రీకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా భూతరాజు రాజశేఖర్, కొలుగూరు వెంకన్న లు నియమితులైయ్యారు. వీరికి ఆదివారం చండూరులో పందుల సత్యంగౌడ్ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నర్సింహ్మా, ఓబిసి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం , ఓబిసి మోర్చ జిల్లా అధికార ప్రతినిధి నకిరెకంటి లింగస్వామి గౌడ్, బోడ ఆంజనేయులు, భూతరాజు శ్రీహరి, ఇరిగి ఆంజనేయులు, బొబ్బిలి శివ , దోస గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రవీందర్రావు

**ప్రజాపక్షం/ మర్రిగూడ :** మండలంలోని రామ్‌రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెన్నమనేని రవీంద్రరావును రెండవసారి నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ఆర్డర్ కాపీని అందించారు. తన ఎన్నికకు సహకరించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి నాంపల్లి , మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ అప్పగించిన ప్రతి కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తూ పార్టీ బలోపేసానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఐకెపి సెంటర్లో చలివేంద్రం ఏర్పాటు



**ప్రజాపక్షం/నాంపల్లి;** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆదివారం జిల్లా కాంగ్రెస్ నాయకులు రఘుపతిరెడ్డి సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్త్రీనిధి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఇందిర ముఖ్య అతిథిగా విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రైతుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రైతులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో కమిటి సభ్యులు బిరుదోజు యాదమ్మ, మేకల భవాని, పరాన, చంద్రకళ, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/గుండాల ;** బిఆర్ఎస్ పార్టీ ఆలేరు యువజన పార్టీ కార్యదర్శి గూడ మధుసూధన్‌గౌడ్ మరణం బాధాకరం అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఆలేరు మాజీ ఎంఎల్‌ఏ బూడిద బిక్షమయ్యగౌడ్ అన్నారు. ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆయన మధుసూధన్ కుటుంబానికి రూ. 50వేల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిలాల పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పాండరి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గీత కార్మికుడు మృతి



**ప్రజాపక్షం/ చౌటుప్పల్ :** రోడ్డు ప్రమాదంలో గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామ స్టేజీ వద్ద ఆదివారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు పంతంగి గ్రామానికి చెందిన నందగిరి యాదయ్య(58) గీత కార్మికుడిగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. రోజువారి జీవనంలో భాగంగా ఆదివారం పని ముగించుకొని ఇంటికి టీవీఎస్ లూనా పై వస్తుండగా పంతంగి గ్రామ స్టేజీ వద్ద రోడ్డు దాటుతుండగా విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న మరో బైక్ ఢీకొట్టడంతో యాదయ్య తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో యాదయ్య భార్య యాదమ్మతో పాటు మరో బైక్ పై ఉన్న ఇద్దరికీ గాయాలయ్యాయి. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చౌటుప్పల్ సిఐ అశోక్ రెడ్డి తెలిపారు.

## పౌర సరఫరాల శాఖలో.. అవినీతి పులి

(మొదటి పేజీ తరువాయి)

ఆరేళ్లుగా ఒకే శాఖలో.. ఒకే చోట పని చేస్తున్న ఈ అవినీతి పులికి ఉన్నతాధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని స్పష్టమవుతుంది. ఇతను చేసే అవినీతి అక్రమాలన్ని వారి కనుసన్నలోనే సాగుతున్నట్లు ఆశాఖలోని తోటి ఉద్యోగులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఈ శాఖలో అపార అనుభవం ఉన్న ఆయన కొంత మంది అవినీతి మిల్లర్లతో ఆయన బంధం విడదీయ రానిదిగా పెనవేసుకుంది. ఇతని అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తే అక్రమ మిల్లర్లకు సమాచారాన్ని క్షణాల్లో చేరవేసి ఫలానా వ్యక్తి ఇలా అన్నాడు.. అతడిని ఓ సారి మందలించండి అంటూ చెప్పడంతో వారు చెప్పిందే తడువుగా చరవాణి ద్వారా బెదిరింపులకు పాల్పడుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పటికైన రాష్ట్ర స్థాయి అధికారులు స్పదించి ఈ అవినీతి పులిపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మిల్లర్లు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు చేశాం

ప్రజాపక్షం/యాదాద్రి : రైతులు తమ ధాన్యాన్ని బయట అమ్ముకుండా కొనుగోలు కేంద్రాలకు తేవాలని, మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన భువనగిరి మండలం వీరవెల్లి, ఆత్మకూర్.ఎం మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, కొరటికల్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని, ఆలేరు మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోళ్లను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులు తమ ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాల మేరకు తేవాలని, మద్దతు ధర పొందాలని, ధాన్యాన్ని బయట అమ్మవద్దని, ప్రతి ఒక్కరి నుండి ధాన్యం కొనుగోలు జరుగుతుందని, ఎలాంటి కంగారు పడవద్దని కోరారు. సకాలంలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి లారీలకు ఎత్తాలని, మిల్లులలో త్వరగా అన్ లోడ్ అయ్యి తిరిగి లారీలు కొనుగోలు కేంద్రాలకు త్వరగా వచ్చేలా క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేయాలని, రవాణా సమస్యలు లేకుండా సులభతరం చేయాలని అధికారులను ఆదేశించారు. ముందు వచ్చిన రైతుల నుండి ముందుగా కొనుగోళ్లు చేయాలని, హమాలీలను పెంచుకోవాలని, కాంటాలు పెంచాలని సూచించారు. టార్పాలిన్లు, గన్నీ బ్యాగుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ఆలేరులో ప్యాడీ క్లీనర్స్ తక్కువ ఉన్నాయని రైతులు కలెక్టరు దృష్టికి తెచ్చినప్పుడు ప్యాడీ క్లీనర్స్ అధికంగా ఏర్పాటు చేసి రైతులకు అందించాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని ఆదేశిస్తూ పరిస్థితులను మానిటరింగ్ చేయాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరుకు సూచించారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీలో జిల్లా కలెక్టరు మీడియాతో మాట్లాడుతూ. జిల్లాలో 323 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేపట్టామని, ఇప్పటి వరకు 373 రైతుల నుండి 4 వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు ఉన్నాయని, టార్పాలిన్లు, గన్నీ బ్యాంగులు, తేమ యంత్రాలు సరిపోను ఉన్నాయని, రైతుల నుండి కాంటా వేయగానే వెంటనే మిల్లులకు తరలించాలని సెంటర్ ఇన్చార్జీలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, అధికారులు పర్యవేక్షిస్తారని, కొనుగోలు కాగానే ఓపిఎంఎస్ నమోదు చేసి రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని, జిల్లా యంత్రాంగం కొనుగోళ్ల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తామని, రైతులు కూడా తమ ధాన్యాన్ని నాణ్యతగా తేవాలని, మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమాలలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, సివిల్ సప్లయ్ డి.ఎం.గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా సహకార శాఖ ఇన్చార్జీ అధికారి పి.ప్రవీణ్ కుమార్, తహశీలుదార్లు అంజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీల సెక్రటరీలు, పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకై కృషి చేద్దాం



ప్రజాపక్షం/చిట్యాల : నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలో అంబేద్కర్ జయంతిని వాడవాడల ఘనంగా జరుపుకున్నారు. చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మునుగోడు, నకిరేకల్ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి, వేముల వీరేశంలు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకటరెడ్డి, జిల్లా నాయకులు పోకల దేవదాసు, మండల, పట్టణ శాఖ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నర్సింహ్మ, జడల చినమల్లయ్య, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, నాయకులు కూరెళ్ళ శ్రీను, గంజి గోవర్ధన్,మాస శ్రీనివాస్ పాల రవివర్మ, గోశిక వెంకటేశం తదితరులు అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు. బివిఎల్ఎఫ్ నాయకులు నూనె వెంకటస్వామి, మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ, పెద్ద కాపర్తిలో ఎంఎస్ఎఫ్ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేకూరి గణేష్, బిజెపి నాయకులు మోర ధనుంజయ, పున్న విష్ణు, గుండెబోయిన నర్సింహ్మ, నీలకంఠం నరేష్, చిలువేరు నర్సింహ్మ, గంజి శ్రీనివాస్ తదితరులు అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు.



ప్రజాపక్షం/నల్లగొండ : ఇండియన్ రెడ్ క్రాస్ భవన్ నల్లగొండ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాలకు భారత రాజ్యాంగాన్ని దిక్సూచిగా రాసిన మహోన్నత వ్యక్తి అని వారు ముందుచూపుతో రాజ్యాంగాన్ని రచించడం వారికి దేశ ప్రజల మీద ఉన్న గౌరవాన్ని చూపిందని యువత భారత రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రజలకు జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ మందడి నర్సిరెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ పుల్లారావు, జిల్లా రెడ్ క్రాస్ ట్రెజరర్ మల్లెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ అనిత, సిబ్బంది శ్రీనివాస్, రాజు, అజీమ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/సూర్యాపేట : అంబేద్కర్ స్ఫూర్తితో మనువాద పాలన కొనసాగిస్తున్న బిజెపిని గద్దె దించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మీ, వెల్పుల వెంకన్న, నరసింహ రావు, మేకనబోయిన శేఖర్, గోవింద్, రాంబాబు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/సూర్యాపేట: మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు శాంతినగర్‌లో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డాక్టర్ దుర్గం ప్రభాకర్ నివాసంలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఇంజమూరి గాబ్రియల్, జలగం జేమ్స్, గుగులోతు బాలాజీ నాయక్, పంది మార్క్, సుధాకర్, హోసన్నా, సుధాకర్, సైమన్, సైదా నాయక్, అజయ్, ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/కోదాడ : పట్టణంలోని ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏపూరి పర్వతాలు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పిఆర్టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు బొలికొండ కోటయ్య,ఎంఈఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చేకూరి రమేష్, నందిగామ ఈశ్వర్,పిడమర్తి అంకులయ్య, మేళ్లచెర్వు వీరభద్రమ్,కనకం అక్షపతి,మాతంగి శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరాభవన్‌లో ఐఎన్‌టియూసి అనుబంధ సంఘాల అధ్యక్షుల,కార్యదర్శుల ఆధ్వర్యంలో డా.బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వ హించడం జరిగింది. ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి రాజకీయ,ఆర్థిక, సామాజిక రంగాల్లో సమన్యాయం ఉండాలని రాజ్యాంగాన్ని నిర్మించినభారతరత్న డాక్టర్ అంబేద్కర్ జయంతి జరుపుకోవడం గర్వ కారణమన్నారు.కార్యక్రమంలో ఐఎన్‌టియూసి నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్యగౌడ్,మండల అధ్యక్షుడు మేళ్లచెర్వు ముక్కంటి,చింతకాయల రాము,వల్లపుదాసు రాము, చప్పిడి సావిత్రి,పోతనబోయిన రామ్మూర్తి,కందుల వెంకటేశ్వర్లు, మేకపోతుల వీరబాబు,కేశరాజు గోపి,కాల్వపెద్ద వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : దండోరా బీసీ సంఘాల ఆధ్వర్యంలో మహనీయ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆ మహనీయుడు కలలుగన్న సమసమాజ స్థాపనకు యస్సి, యస్‌టీ, బీసి, మైనార్టీ, అగ్రవర్ణ పేదలు ఏకమై ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యంయస్‌పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, బీసి బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ, రాచమల్ల సత్తయ్య నాయి బ్రాహ్మణ, బోడ స్వామి మాల, గట్టు శేఖర్ మాదిగ, మాద సత్తయ్య గౌడ్, గద్దం వీరస్వామి గౌడ్, శిగ మల్లేష్ గౌడ్, సుక్క రాంచంద్రం మాదిగ, దుప్పెల్లి సుధాకర్ మాదిగ, తుర్కపల్లి మల్లేష్ శాలివాహన, వరికుప్పల కృష్ణ వడ్డెర, గట్టు శివ మాదిగ, గట్టు శరత్ మాదిగ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/భువనగిరి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోదా శ్రీరాములు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతనే కాకుండా ప్రధానంగా దేశ ప్రజల సంక్షేమం కోసం వెలుగు చూపినటువంటి మహానేత అని కొనియాడారు. అంబేద్కర్ యొక్క ఆలోచనలు పేద, బడుగు, బలహీన వర్గాల కోసం దోపిడీ లేని మంచి సమాజం కోసం కలలు కన్నారని అన్నారు. అంబేద్కర్ ఆలోచనలు ఇప్పుడున్న సమాజానికి చాలా అవసరమని దానిని అమలు చేసే దాని కొరకు ఏ ప్రభుత్వమైనా కృత నిశ్చయంతో కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాశపాక దయాకర్, ఎర్రోళ్ల లింగస్వామి, సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, దళిత హక్కుల పోరాట సమితి భువనగిరి మండల కన్వీనర్ కోట శంకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : భావి భారత దార్శనికతకు దిక్సూచి భారత రత్న డా.బీఆర్ అంబేద్కర్ అని వక్తలు కొనియాడారు. పోచంపల్లి మండల వ్యాప్తంగా డా.బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమాలను పార్టీలకతీతంగా అందరూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి అన్ని పార్టీలు వివిధ యువజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్, బహుజన ప్రజాశక్తి రాష్ట్ర నాయకులు, చింతకింది రమేష్ బిపిఎస్ పట్టణ అధ్యక్షులు భారత భూషణ్, బిపిఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ముషం మధు, చేరాల లింగయ్య పువ్వారం శ్రీనివాసు, వివిధ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు



ప్రజాపక్షం / మిర్యాలగూడ : డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని ఆదివారం ఆయా సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. సీపీఎం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసే ఆలోచనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉందని అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మొసలి కన్నీరు కారుస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. మతోన్మాద పార్టీలను రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు మల్లు గౌతంరెడ్డి, నూకల జగదీశ్చంద్ర, మంగారెడ్డి, రెమడాల పరుశురాములు, తిరుపతి రామ్మూర్తి, సత్యనారాయణరావు, కోడిరెక్క మల్లయ్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న అవార్డు గ్రహీత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత డా. అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాద్గుల యాదగిరి, అందుగుల ముత్యాలు, కోట్ల జగదీష్‌పటేల్, మాజీ ఉప సర్పంచ్ మంగ్యానాయక్, వస్కుల బక్కులయ్య, అందుగుల లింగయ్య, నీలం శ్రీనివాస్‌యాదవ్, నాయిని ప్రభాకర్‌రెడ్డి, పెద్దిశెట్టి సుధాకర్, బోడిగె శంకర్‌గౌడ్, వరికుప్పల శ్రీను, మురళి, జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం / మిర్యాలగూడ: రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని ప్రపంచ దేశాల్లోని అన్ని రకాల రాజ్యాంగాలను సమీక్షించి నియమ నిబంధనలతో నిస్వార్థపూరితంగా అన్ని వర్గాల ప్రజల మేలు కోరుతూ రాజ్యాంగాన్ని నిర్మించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. కార్యక్రమంలో ఎండి.సయ్యద్, జిల్లా యాదగిరి, ధీరావత్ లింగానాయక్, వల్లంపట్ల వెంకన్న, అఫ్జర్, శ్రీనివాస్ రాజు,జానయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా భువనగిరిలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోత్నంశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, నాయకులు శివానంద్, బర్రె నరేష్, పవన్, హిరేకార్ రమేష్, కరీం తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో పండుగ కిరణ్, బొమ్మరపు బాలరాజు, ఉడుత రాజు, ఎస్.కె హైమద్, బిట్కూరి మహేష్, ఎడ్ల వెంకటేశం, మాజీ వార్డు సభ్యులు పల్లెపాటి పద్మ, గుండె లక్ష్మీ నారాయణ, గుండె శ్రీనివాస్, గుండె యాదగిరి, పల్లెపాటి భాగ్య, పల్లెపాటి యాదగిరి, పల్లెపాటి బాలరాజ్, పల్లెపాటి హరిశంకర్, గుండె శివ, ఎడ్ల శేఖర్, గుండె శివకేశవు, గుండె మల్లేష్, గుల్లపల్లి సుగుణాకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/ మాడుగుల పల్లి : మండల కేంద్రంలో తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి జిల్లా ఇంచార్జి పుల్లెంల సతీష్ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డా భీం రావు అంబేద్కర్ 133 వ జయంతిని బాణా సంచాలు పేల్చి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లెంల సతీష్ మాట్లాడుతూ బలహీన వర్గాల కోసం ఎనలేని సేవలు చేసారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ దర్శనం ప్రదీప్ కుమార్, పాతకోటి అరుణ్, చం, సంపత్, పాషా, మనోజ్ , నరేష్, అనిల్ , ప్రసాద్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/ రామన్నపేట: మండల కేంద్రంతోపాటు పరిసర గ్రామాల్లో బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పూస బాలమణి మండల కేంద్రంతోపాటు తుమ్మలగూడెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా వెల్లంకి గ్రామంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ఎంపీటీసీలు మాదూరి జ్యోతి, వనం హర్షిణీ చంద్రశేఖర్, నాయకులు ఎండి.అక్రమ్, రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, జెల్లా వెంకటేశం, రామిని రమేష్, ఎండి.జమీరొద్దీన్, గోదాసు పృధ్వీరాజ్‌లు పాల్గొన్నారు. అదేవిధంగా నీర్నెముల నవచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ గ్రామపంచాయతీ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాగటి మహేష్, మోవ చైతన్య యువజన సంఘం గౌరవ సలహాదారు నాగటి సోమన్న, అంజయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న భారత దేశ ఫలాలను ప్రజలందరికీ అందే విధంగా రాజ్యాంగాన్ని రచించారన్నారు. వారి ఆశయాలు సాధనకై కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి నాయకులు బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్, మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు పెరబోయిన పెంటయ్య, మండల కార్యవర్గ సభ్యులు పెరబోయిన బంగారి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/మునుగోడు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం మునుగోడు మండల కేంద్రంలో వివిధ పార్టీల నాయకులు ప్రజా సంఘాలు అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ, కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, బిసి హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ఈదులకంటి కైలాసం, జర్నలిస్ట్ ఫోరం నాయకులు పోగుల ప్రకాష, దుబ్బ వెంకన్న, వివిధ పార్టీల నాయకులు యువజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/ మాడుగులపల్లి : మండల పరిధిలో తోపుచర్ల గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతరత్న రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మిడబోయిన అర్జున్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు స్టైలాబ్ నాయక్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పాని నగేష్ ,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సామరాజు మాజీ సర్పంచ్‌లు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, మంగ యాదయ్య, మాజీ పిఎసిఎస్ చైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య ,వల్లపు దాసు యాకోబు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపక్షం/చింతలపాలెం : మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఎస్ఐ సైదిరెడ్డి,ఎంపిపి జగదీష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప యోధుడని, అత్యుత్తమ రాజ్యాంగాన్ని ప్రజలకు అందించి బలమైన పునాది వేశారన్నారు.ఆర్థిక అసమానతలపై అవిశ్రాంత పోరాటం చేసి నవభారత నిర్మాణానికి అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదన్నారు.కార్యక్రమంలో మాతంగి కోటయ్య, నారాయణరెడ్డి,సీతారెడ్డి,ఇంద్రారెడ్డి,బాలచంద్రుడు,భాషా,ఉస్లేల సృజన,చిలక నాగేశ్వరరావు, నరేందర్, చిలక యేసు,రవి, సోమయ్య,వెంకటేశ్వర్లు,శ్యామ్,పిచ్చయ్య,ప్రేమ్‌కుమార్,మణిరత్నం,వినోద్ పాల్గొన్నారు.



ప్రజాపక్షం/పాలకవీడు : న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, రాజకీయ సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయు గుండెల్లో ఎప్పటికి నిలిచిపోయే చిరస్మరణీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ అని ఎంపిపి భూక్యా గోపాల్ , జడ్పిటిసి బుజ్జిమోతీలాల్‌లు అన్నారు. ఆదివారం డా.బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన వేడుకల్లో వారు పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు,చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు,మహిళలు,కార్మికుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్.వి సుబ్బారావు, ఎంపిటిసి వెంకట్ విజయనాయక్, ముక్క మట్టయ్య, వెంకటేష్, రాజేష్,నాగరాజు,సైదా, వీరన్న,జ్యోతి,ఉమాశేషు, శ్రీకాంత్,చంటి,సందీప్ పాల్గొన్నారు.